# గెస్ట్ లెక్చరర్లను రెన్యువల్ చేయాలి



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండలం ప్రభుత్వ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్స్ ను రేనువల్ చేస్తు ఉత్తర్వులు ఇవ్వలని ప్రభుత్వాన్ని విఘ్నప్తి చేస్తున్నామనీ అన్నారు. గత నెల జులై31వరకు విధులను నిర్వహించి అన్ని రకాల పనులను పూర్తి చేశామని మల్లి రెన్యువల్ కాలేక ఇబ్బందులు పడ్తూ దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నామని మాకు తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి విట్టల్ తెలియజేసారు.

# నాసిరకం,కల్తీ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- బెల్టుషాపులలో విచ్చలవిడిగా విక్రయిస్తున్న నాసిరకం, కల్తీమద్యంను అరికట్టాలి
- సి.పి.ఐ ఎం ఎల్ మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ డిమాండ్




ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా సిరికొండ, ధర్పల్లి మండలాల్లో నాసిరకం, కల్తీ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, బెల్టు షాపులలో విచ్చలవిడిగా విక్రయిస్తున్న నాసిరకం,కల్తీ మద్యంను అరికట్టాలని సి.పి.ఐ. ఎం ఎల్ మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి .ఆర్ రమేష్ డిమాండ్ చేశారు. శనివారం నాడు సిరికొండ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిరికొండ ధర్పల్లి మండలాల్లో మద్యం వ్యాపారలు సిండికేట్ గా మారి మద్యం ప్రియులను నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. గ్రామాల్లో వీడిసిలతో కలిసి టెండర్లలో వేలం పాడి తమ మధ్యాన్ని విచ్చలవిడిగా, ఇష్టమైన ధరలకు విక్రయిస్తూ ప్రజలను ముఖ్యంగా మద్యం ప్రియులను ఆర్థికంగా దోపిడికి గురి చేస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న మద్యం బెల్ట్ షాపులను అరికడ్తామని హామీ ఇచ్చి దాని ఊసు ఎత్తడం లేదు అన్నారు. జిల్లాలోని అబ్కారీశాఖ అధికారులు ముడుపులకు అలవాటు పడి వైన్స్ లను నియంత్రించాల్సింది పోయి చోద్యం చూస్తున్నారు అని అన్నారు. సిరికొండ ధర్పల్లి వైన్స్ యజమాన్యాలు తమ లాభపేక్షను చూపి అందిన కాడికి దండుకుంటున్నారన్నారు మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు మద్యం వ్యసనంతో చితికి పోయిన మద్యం ప్రియులను అర్థకంగా దెబ్బతిస్తున్నారు అని అన్నారు. గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న నాసిరకం, నకిలీ మద్యంపై ప్రజలు ముందుకు వచ్చి దాడులు చెసే అవకాశం ఉంది అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని సిరికొండ, ధర్పల్లి వైన్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి అని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ ఎం ఎల్ మాస్ లైన్ డివిజన్, మండల నాయకులు ఆర్ దామోదర్, యం సాయరెడ్డి, ఈ రమేష్, కె ఆశిస్ లు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి (కన్నాల) ఆలయ అర్చకులకు

### మా కుటుంబ సభ్యుల సహకారముతో ప్రతి నెల వేతనం అందజేస్తాం

### మున్సిపల్ చైర్ పర్సన్ రమా సురేష్ రెడ్డి



మంథని ( ప్రశ్న న్యూస్) కన్నాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు పనిచేస్తున్న అర్చకులకు ఖర్చుల నిమిత్తం 9వేల రూపాయలు అందచేసిన చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డి. చైర్ పర్సన్ మాట్లుడుతు మా కుటుంబ సభ్యులు ముస్కుల నారాయణ రెడ్డి, వారి కుమారుడు శ్రావణ్ రెడ్డి సహకారముతో ప్రతి నెల 9వేల రూపాయలు ఆలయ అర్చకులకు వచ్చే విధంగా సహాయం అందిస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ గారు తెలిపారు. కార్యక్రమం అనంతరం మంథని మున్సిపల్ పాలకవర్గ కుటుంబ సభ్యులు తో కలిసి పూజలు నిర్వహించి ఆలయ పరిసరాల్లో మొక్కలు నాటిన మునిసిపల్ చైర్ పర్సన్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముస్కులా సురేందర్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ సీపతి బాణయ్య గుండా విజయలక్ష్మి పాపారావు, కుర్ర లింగయ్య, కొట్టె పద్మ రమేష్, వి.కె రవి, వేముల లక్ష్మి సమ్మయ్య , భక్తులు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాము కాటుతో చిన్నారి మృతి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) పాముకాటుతో చిన్నారిని తీసిన సంఘటన కౌడిపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. కుటుంబీకుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన తొంద్రి విష్ణు ప్రియ (12) పాముకాటుకు గురైంది చెందింది. శుక్రవారం రాత్రి భోజనం చేసి కుటుంబ సభ్యులు ఒక దగ్గర పడుకున్నారు. అర్ధరాత్రి పాము కాటు వేసిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మెదక్ ఆస్పత్రికి తరలించగా శనివారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సకాలంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి.

- ప్రభుత్వ వసతి గృహాలలో అవసరమైన మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





మంథని (ప్రశ్న న్యూస్) జిల్లాలో ఇంజనీరింగ్ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనుల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రోడ్లు భవనాల శాఖ, టిఎస్ఎంఐడిసి మొదలగు శాఖల కింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్షించారు. మన జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల ద్వారా మంజూరు చేసిన అభివృద్ధి పనులు వాటి ప్రస్తుత స్థితిగతులు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన 20 ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని అన్నారు. గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసి వాటికి సంబంధించిన బిల్లులు పూర్తి స్థాయిలో చెల్లించేలా చూడాలని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి నిధులు, ప్రత్యేక అభివృద్ధి నిధులు డిఎంఎఫ్టి కింద చేపట్టిన రోడ్లు, డ్రైన్లు భవనాలు నిర్మాణ పనులు పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న 10 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం వెతుకుతూ మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యరోగ్య శాఖ పరిధిలో చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి కావాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి గంప రవీందర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ఈఈ పంచాయతీ రాజ్ గిరిష్ బాబు, ఈఈ ఆర్ %డ%బీ భావ్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత..

### హెచ్ఎంటీ వాకో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) 25 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న విద్యార్థులు సుదీర్ఘ కాలం తర్వాత మళ్లీ అదే పాఠశాల వేదికపై తమకు చదువు నేర్పిన గురువులతో కలుసుకుని వారి గత



జ్ఞాపకాలను, స్మృతులను పరస్పరం గుర్తు చేసుకుంటుంటే కలిగే అనుభూతి మాటల్లో చెప్పలేని ఒక అద్భుతంలా అనిపిస్తుంది. చారిత్రాత్మక హెచ్ఎంటీ వాకో హైస్కూల్ 1999 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం వాక్సన్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో ఆత్మీయ సమ్మేళనం (సిల్వర్ జూబ్లీ) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు వారికి చదువు నేర్పిన గురువులతో మళ్లీ పాఠశాలలో కలుసుకోవడం నిజంగా ఒక గొప్ప అనుభూతి. వేడుకల్లో భాగంగా హెచ్ఎంటీ వాకో హై స్కూల్ విద్యార్థులుగా ఉన్న రోజులకి గౌరవార్పణంగా సంప్రదాయ పాఠశాల అసెంబ్లీతో ప్రారంభమయ్యాయి. విద్యార్థుల జీవితాల్లో కీలక పాత్ర పోషించిన 20 మందికి పైగా పూర్వ గురువులు ఈ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భాన్ని మరింత ప్రత్యేకంగా మార్చారు. పూర్వ విద్యార్థులు తమ చదువు నేర్పించిన గురువులతో మళ్లీ కలుసుకుని, పాఠశాల రోజుల్లో జరిగిన సంఘటనలను తిరిగి గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. వివిధ వృత్తుల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు వారి జీవితాల్లో జరిగిన అనుభవాలను, సంఘటనలను, సాధించిన విజయాలను గురువులతో, తోటి విద్యార్థులతో కలిసి అప్యాయంగా పంచుకున్నారు. సరదాగా ఆటపాటలు, డ్యాన్సులతో అలరించారు. అనంతరం విద్యార్థులు తమ గురువులను శాలువాలతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి, టీచర్‌కు గ్రూప్ ఫోటో మెమోంటోను అందజేశారు.

# రైతు ఋణ మాఫీపై రాద్ధాంతం చేయకండి

### కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గోటికారి కిషన్



మంథని ( ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినా వాగ్దానాన్ని నెరవేర్చేందుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్నది. కొన్ని సాంకేతిక కారణాలతో కొంతమంది రైతులకు రుణమాఫీ కాకపోవడం వారికి కూడా రుణమాఫీ చేయడం తథ్యం. టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మాత్రమే వీధుల్లో రాస్తారోకో చేస్తున్నారు. ఏ ఒక్క రైతు రాస్తారోకోలో లేరు. రేవంత్ రెడ్డి సర్కారు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయడం తథ్యం. టిఆర్ఎస్ పార్టీ పదేండ్ల కాలంలో రుణమాఫీ ఎంత చేసిందో ఎనిమిది నెలల కాంగ్రెస్ ప్రభుత్వం అంతకు రెట్టింపు చేసింది. ఇది రైతులకు మేలు చేసే ప్రభుత్వం రైతుబంధు పేరుతో గుట్టలకు వందల వేల ఎకరాల ఉన్న భూస్వాములకు దోచిపెట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదు. ప్రజలకు స్వేచ్ఛనిచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులంతా సంతృప్తిగా ఉంటే వారిని రెచ్చగొట్టే టిఆర్ఎస్ నాయకులకు ఎవరు నమ్మే స్థితిలో లేరు. మంథని మండలంలో 90 శాతం మంది రైతులకు రుణమాఫీ జరిగింది. తక్కిన వారికి కూడా త్వరలో రుణమాఫీ జరుగుతుంది .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు, మంత్రుల అంతా అనునిత్యం రైతుల కొరకు శ్రమిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ బిసి సేల్ అధ్యక్షులు గోటి కారి కిషన్ జీ విజ్ఞప్తి చేస్తున్నారు

## భద్రాద్రి రామున్ని దర్శించుకున్న అటవీ, ట్రైకార్ చైర్మన్లు



భద్రాచలం (ప్రశ్న న్యూస్) భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ శనివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు వీరికి సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీలక్ష్మీ తాయారు అమ్మవారిని, అభయాజనేయ స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అధికారి రమాదేవి ఈ సందర్భంగా వీరిని ఆలయ మర్యాదలతో గౌరవించారు. ఈ కార్యక్రమంలో విరివెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల తల్లిదండ్రులారా పిల్లల్ని మొబైల్ కు దూరంగా ఉంచండి



పోలవరం( ప్రశ్న న్యూస్ )ఏలూరు జిల్లాజీలుగుమిల్లి మండలం పి టి డబ్ల్యూ ఆర్ జె ఆర్ కళాశాలబర్రింకలపాడు వెల్కమ్ పార్టీ కార్యక్రమం కు ముఖ్య అతిధి పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి కాలం లో విద్యార్థులు సెల్లఫోన్ కి



బాగా ఎడిక్ట్ అవుతున్నారు వీలైనంత మొబైల్స్ కి దూరంగా ఉంచండి అని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు నేను ఇటువంటి స్కూల్ లోనే చదువుకిని వచ్చాను మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతూ, వారు తిని తినక మీకు ఏ అవసరం ఉంటే వాటిని సమాకురుస్తున్నారు వాటిని గుర్తించుకొని అలాగే గవర్నమెంట్ పరంగా కాలేజ్ కి ఏ అవసరం ఉన్న మన ఎన్ డి ఏ ప్రభుత్వం తప్పకుండ చేస్తుందిచేపిస్తాను ఇది నా ఊరు కాబట్టి నెక్స్ట్ ఇయర్ కి 100%పాస్ పర్సెంట్ ఉండాలి అలాగే నేషనల్ స్టేట్ గేమ్స్ లో మన విద్యార్థులు మంచి ప్రతిభ చూపించాలిదానికోసం నా పర్సనల్ సాకారం కూడా ఉంటుంది అని తెలియజేసారుఅనంతరం మీడియా మిత్రులువిద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి కార్యదర్శి గడ్డమానుగు రవి మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము ఎన్ డి ఏ కూటమి నాయకులు కార్యకర్తలువిద్యార్థుల తల్లిదండ్రులు,మీడియా మిత్రులు పాల్గొన్నారు

## ఇంటిగ్రేటెడ్ బాయ్స్ ఎస్సీ హాస్టల్ ను తనిఖీ చేసిన. మంథని ఆర్డిఓ హనుమాన్ నాయక్.



మంథని (ప్రశ్న న్యూస్) మంథని మున్సిపల్ పరిధిలోని ఎస్సి ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ మంథని లో తనిఖీ చేసి ముందు జాగ్రత్త చర్యలు సూచించారు:

1.హాస్టల్ పరిసరాలు పరిశుభ్రంగా ,సురక్షితంగా,ఆరోగ్యంగా ఉండాలి

2. చెత్తనంతా తీసివేసి నిలువ నీళ్లను ఉంచకుండా చూడాలి ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలన్నిటిని తొలగించాలి ,డ్రైనేజీ సిస్టం ఎప్పటికప్పుడు నీట్ గా ఉంచుకోవాలి మూత్రశాలలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలి



4. పండ్లు కూరగాయలు ప్రతిరోజు శుభ్రపరచుకొనే వాడుకోవాలి, సన్నబియ్యంతో మంచి ఆహారాన్ని పిల్లలకు అందించాలి. ఈ కార్యక్రమంలో పాఠశాల పిల్లలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

